తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 27-05-2025 పేజీ :-20

# లేఅవుట్లను తారుమారు చేసిన ప్రభుత్వ ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలి

**మహబూబ్ నగర్ మే 26 ( ప్రజా జ్యోతి ప్రతినిధి :** లేఅవుట్లను తారుమారు చేసిన ప్రభుత్వ ఉద్యోగి కోగురి రాజేంద్రప్రసాద్ పై చర్యలు తీసుకోవాలంటూ సోమ వారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కు తిమ్మసాని పల్లెకు చెందిన కందనూరి మంజుల, కారెడ్డి బాల్రెడ్డిలు వినతి పత్రం అందజేశారు. రెవెన్యూ విలేజ్ ఏనుగొండ తిమ్మసానీ పల్లె గ్రామం సర్వే నెంబర్ మొదట ఒక లే అవుట్ చూయించి దాని ప్రకారంగా ప్లాట్లు అమ్మారని ఏజెంట్గా వ్యవహరించిన కోగూరి ప్రసాద్ ప్రభుత్వ ఉద్యోగి ఇతనితో పాటు కొంతమంది పెద్దల అండదండలతో తిరిగి అదే ప్లాట్లను రివైజ్డ్ లేఅవుట్లుగా మార్చి తమ ప్లాట్లు తమకు దక్కకుండా చేశాడని అందువల్ల దస్తావేజు నెంబరు 14346/2015, మార్టిగేజ్ దస్తావేజు నెంబర్ 7719/2016 విస్తీర్ణం గల 500 గజాల స్థలం 250 210 గజాలు ఒక ప్లాట్లు తాము మొదట చూసిన దగ్గర లేవని వారు కంప్లైంట్ లో పేర్కొన్నారు. కావున మేము కొన్న ప్లాట్ల స్థలము ఎక్కడుందో తెలియుట లేదు. కావున అట్టి లే-ఔట్ సంబంధిత యజమానులు, ఏజెంట్ సంబంధిత అధికారుల ద్వారా ఇట్టి అంశమును పరిశీలింపజేసి ఇట్టి స్థలములో జరుగుచున్న నిర్మాణాలు, ఇట్టి అవకతవకల ప్లాట్ల వ్యవహారము పరిష్కారమయ్యే వరకు నిర్మాణాలను ఆపివేయాలని, తమ ప్లాట్ల స్థలము తిరిగి స్వాధీనం చేయాలని వారు కలెక్టర్ కు పిర్యాదు చేశారు.

# నాగర్ కర్నూల్ లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు




-అడిషనల్ ఎస్పీ వాహనాన్ని తనఖీ చేసిన ట్రాఫిక్ ఎస్.ఐ కళ్యాణ్

**నాగర్ కర్నూల్, మే 26 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనఖీలు నిర్వహించారు.తనఖిలలో భాగంగా శ్రీపురం చౌరస్తాలో నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ సి హెచ్.రామేశ్వర్ వాహనాన్ని ఆపి ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ డ్రైవింగ్ లైసెన్స్ ను అడగగా అడిషనల్ ఎస్పీ ఫోన్లో ఓపెన్ చేసి లైసెన్స్ ను చూపించారు.

## నూతన తాసిల్దార్ గా పదవి బాధ్యతీలు.

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి)**

**మే 26**: గండీడ్ మండలంలో పనిచేస్తున్న తాసిల్దార్ నాగ లక్ష్మి నారాయణపేట జిల్లా కేంద్రానికి బదిలీ గా వెళ్ళగా నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న తాసిల్దార్ మల్లికార్జున్ రావు గండీడ్ మండలం తాసిల్దార్ గా సోమవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు నాయకులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. మా కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ మా కార్యాలయ సిబ్బందికి గాని మాకు గాని సహకరించి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా సమస్యలను సత్వరమే పరిష్కరించుకునేటట్లు చేయాలని ఆయన తెలిపారు.సమన్వయంతో ఉంటేనే సమస్యలను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవి. ఆర్ ఐ యాసీన్. జూనియర్ అసిస్టెంట్లు రుక్మిణి. గోపాల్. రామచంద్ర. రికార్డ్ అసిస్టెంట్లు నర్సింలు. వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో సంపద సృష్టిస్తాం

- విభజన చట్టం ద్వారా రాష్ట్రంలో కరెంటు పుష్కలం
- రాజీవ్ యువ వికాసానికి 1000 కోట్లు నిధులు
- ఉమ్మడి పాలమూరు అభివృద్ధి ఏకైక లక్ష్యం
- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
- నూతన సబ్స్టేషన్లో43 కోట్ల రూపాయలు కేటాయింపు
- ఇంద్ర గిరి వికాసంతో గిరిజనుల జీవితాల్లో మార్పు
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- భూ నిర్వాసితులకు అదనంగా ప్యాకేజీ పెంచాలి
- అచ్చంపేట ప్రాంతంలో డివిజన్ ఇరిగేషన్ శాఖ కార్యాలయం నిర్మించాలి

2లో



## బిటి రోడ్డు పనులను పర్యవేక్షించిన దోమ మండల కాంగ్రెస్ నాయకులు

**దోమ మే 26 (ప్రజా జ్యోతి) :** పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కృషితో దోమ మండల పరిధిలోని మోత్కూర్ గోన్య నాయక్ తాండకు ఒక కోటి 26 లక్షల నిధులతో వేస్తున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులను దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో బిటి రోడ్డు పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు నాయక్,దోమ మండలం మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్,మోత్కూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,రఘు, చంద్రకాంత్,సర్దార్, కైసర్,వ ంరియు తాండ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**దోమ మే 26 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామస్తులైన కొత్తపేట సాయికీర్తన భర్త రాఘవేందర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు నాయక్,దోమ మండలం మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్,మోత్కూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఆనంద్,గ్రామ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి, చంద్రకాంత్,కైసర్, పాల్గొన్నారు.

## తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగులకు సువర్ణ అవకాశం

**బషీరాబాద్ మే 26 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశం గా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగంచేసుకోవాలని బషీరాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈ జీ ఎం ఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు.





# తెలంగాణలో సంపద సృష్టిస్తాం

**నాగర్ కర్నూల్ మే 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి తోపాటు, సంపద సృష్టించి ఆ సంపాదన రాష్ట్రంలోని సబ్బండ ప్రజలకు పంచడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో సబ్టేషన్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై, మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ విద్యుత్ శాఖ సీఎం డి ముష్రాఫ్ అలీతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు. చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని మాజీ సీఎం కెసిఆర్ అన్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో గత ప్రాజెక్టుల ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ ఉత్పత్తి చేయడం జరిగిందని, యాదాద్రి భద్రాద్రి లో పవర్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోయారని సోనియాగాంధీ తీసుకు వచ్చిన విభజన చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి పుష్కలంగా జరుగుతుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తు తరాలకు 50 సంవత్సరాలకు 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి, తెలంగాణ ప్రజలకు విద్యుత్ అందించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ నిరుద్యోగుల కొరకు రాజీవ్ యువ వికాస కల్ప స్కీం ద్వారా 9000 కోట్లు మంజూరు చేస్తూ, నిరుద్యోగుల ఉపాధి కల్పన కోసంసీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, గత ప్రభుత్వం నిరుద్యోగ యువత పట్ల పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆరోపించారు . ఉమ్మడి జిల్లా లో పెండింగ్లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి బీడుగా మారిన ప్రతి ఎకరాకు గుంటకు సాగు నీళ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకైక లక్ష్యం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఏర్పడ్డ రాష్ట్రంలోని కటిక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖ, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో 43 కోట్ల రూపాయలు వెచ్చించి నూతన సబ్ స్టేషన్ లకు శంకుస్థాపనలుచేయడంఅభినందనీయమన్నారూ. అదేవిధంగా నేరుగా రైతులకు డిస్కో ద్వారా 150 ట్రాన్స్ఫార్లను అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మాచారం గ్రామంలో ఇందిరా సౌరగిరి జలవికాసం ద్వారా పట్టాలు పొందిన పోడు భూములకు వ్యవసాయం చేసుకునే విధంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఉద్యానవనం పండ్ల తోటలు వేసుకుని అభివృద్ధి చెందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 12600 కోట్లు వెచ్చించి ఇందిరా సౌరా గిరి జలవికాసం డిక్లరేషన్ విడుదల చేయడం జరిగింది ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో 43 కోట్ల రూపాయలు వెచ్చించి, నూతన సబ్ స్టేషన్ల కొరకు నిధులు మంజూరు చేయడంతో పాటు శంకుస్థాపనలు చేసుకోవడం ద్వారా రెప్పపాటు కరెంట్ కూడా కరెంటు పోకుండా రైతులు పంటలు సాగు చేసుకుంటారని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఉమామహేశ్వర లిఫ్ట్ లో భాగంగా నష్టపోతున్న భూ నిర్వాసితులకు రైతులకు నష్టపరిహారం ఎక్కువ వచ్చే విధంగా డిప్యూటీ సీఎం కృషి చేయాలని ఆయన సభాముఖంగా కోరారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలో డివిజన్ ఇరిగేషన్ శాఖ కార్యాలయాన్ని నిర్మించాలని ఆయన డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, మైనార్టీ చైర్మన్ కొత్వాల్, డిసిసి బి బ్యాంక్ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సులో కనిపించని ఫాస్ట్ యాడ్ కిట్స్!

**-ఆర్టిసి బస్సు టైర్ కింద పడ్డ మహిళాకు గాయాలు**

**-చికిత్స కోసం పరుగులు తీసిన స్థానికులు!**

**తాండూర్ మే 26 ప్రజా జ్యోతి :,** ఆర్టీసీ బస్సులలో ఏర్పాటు చేసే ఫాస్ట్ యాడ్ కిట్స్ బాక్స్ లు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. అందులో కనీసం ప్రథమ చికిత్స కు కావలసిన ఆయింట్మెంట్ పట్టీలు కూడా కనిపించడం లేదు. తాజాగా తాండూరు మండలం కరన్ కోట్ గ్రామంలో ఆర్టీసీ బస్సు టైర్ కింద పడి ఓ మహిళకు తీవ్ర గాయాలు అయినా ఘటన ఆదివారం జరిగింది. ఇట్టి సందర్భాలలో కనీస ప్రథమ చికిత్స అందించడం కోసం ఆర్టీసీ బస్సులలో ఏర్పాటుచేసిన ఫాస్ట్ ఆడ్ కిడ్స్ బాక్సులో గాయనికి కట్టవలసిన పట్టీలు, అయిట్ మెంట్ అందుబాటులో ఉండవలసి ఉంది. కానీ అవి ఏమీ కూడా లేక పోవడంతో తీవ్ర రక్తస్రావంతో ఉన్న ఆ మహిళకు కనీసం ప్రథమ చికిత్స చేసేందుకు స్థానికులు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా బస్సులోని ఫాస్ట్ యాడ్ కిట్స్ బాక్స్ కాళీగానే దర్శనమిస్తుంది. ప్రస్తుతం కొత్త బస్సులలో నైనా ఫాస్ట్ యాడ్ కిట్స్ బాక్సులలో ప్రథమ చికిత్స అందించే సౌకర్యం కల్పించాల్సిందిగా ఆర్టీసీ యాజమాన్యాన్ని ప్రయాణికులు కోరుతున్నారు.




## మైల్వార్ గ్రామంలో చెక్ పోస్టును ప్రారంభించిన ఎస్ఐ పి శంకర్

**బషీరాబాద్ మే26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామం కర్ణాటక సరిహద్దు ఉన్నందున బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం రోజు ఎస్ ఐ పి శంకర్ చెక్ పోస్ట్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ మైల్వార్ గ్రామం కర్ణాటక సరిహద్దు ఉన్నందున ఆవులను లేగ దూడలను, ఎద్దులను, బక్రీద్ పండుగ సందర్భంగా రవాణా చేస్తూ ఉంటారు పర్మిషన్ ఉంటేనే వెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించి రవాణా చేయాలంటే వాహనాలకు అన్ని విధాలుగా పత్రాలు ఉండాలి లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు చెక్పోస్ట్ దగ్గర హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్స్ బక్రీద్ ఫెస్టివల్ అయినంతవరకు బందోబస్తు ఏర్పాటు ఉంటుందని ఎస్ఐ తెలిపారు.



నూతనంగా బాధ్యతలు చేపట్టిన కూకట్ పల్లి ఏసీపీ రవి కిరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి ఏసీపీ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న రవి కిరణ్ రెడ్డి ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, అరవింద రెడ్డి, ఫణీంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైకేల్, రేప్య, దేవ సహాయం, రవి, శేషగిరి నాయుడు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, ప్రసాద్, కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కూకట్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ నుండి గురు గోవింద్ సింగ్ కాలనీ వరకు ఉన్న ఓపెన్ నాలా పూడిక తీత (డీసిల్టింగ్) పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎఈ శ్రావణి తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ నాలా పూడికతీత పనులను మాన్సూన్ కు ముందుగానే పూర్తిచేస్తామని అన్నారు. ఇప్పుడే పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తిచేస్తే వర్షాకాలంలో వచ్చే వరద నీరు అంతా సజావుగా దిగువకు వెళ్లిపోతుంది కాబట్టి లోతట్టు ప్రాంతలవారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. పూడికతీత పనులు సకాలంలో పూర్తి చేసి వరద నీరుతో కాలనీలు ముంపుకు గురవ్వకుండా చూడాలని అధికారులకు సూచించారు. రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, ముజీబ్, రాజు గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ కు స్థలము, భవనం కేటాయించాలి

**కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు సిటీ టైగర్ రమణకి వినతి పత్రం అందజేత**

కూకట్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ కార్యాలయానికి భవనము ఏర్పాటుకు ఖాళీ స్థలం, భవన నిర్మాణం కొరకు నిధులు కేటాయించేలా మీ సహాయ సహకారాలు కావాలని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు సిటీ టైగర్ పి.వి రమణను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిటీ టైగర్ పి.వి.రమణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రజలతో మమేకమైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు అధికారికంగా ప్రెస్ క్లబ్ స్థలము, భవన నిర్మాణం ఏర్పాటు ఖచ్చితంగా జరగాలని, అలాగే నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, వి.సుజాత, మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం. లక్ష్మి, ఈసీ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, కర్ణ కుమార్, అనిల్ కిషోర్, బాబీ కాంత్, వినీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలు అమలు అయ్యే వరకు ప్రజల పక్షాన పోరాడుతా

- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ దే
- నిరుపేద ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి, షాధముబారక్
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, మే 26 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డల వారి వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కళ్యాణలక్ష్మి, షాధీముబారక్ కొండంత అండగా నిలుస్తోందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ మండలం ఎమ్మార్వో శ్రీనివాస్ రావు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 50మంది లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు ఆవుల రవిందర్ రెడ్డి, బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలయ్యేదాకా ప్రజల పక్షాన పోరాడుతానని ప్రజలకు హామీనిచ్చారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ దేనని ఆయన అన్నారు. తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ నాగమణి, స్థానిక నాయకులు బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా(ఉమర్) సీనియర్ నాయకుడు మందడి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గాదే శివ చౌదరి

కూకట్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదే శివ చౌదరి సోమవారము తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో భాగస్వామ్యమై ప్రజల మనసులు గెల్చుకున్న సోంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్ మే 26(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ గాజులరామారం మరియు 128 డివిజన్ చింతల్ లో ఇటీవల జరిగిన వివిధ శుభకార్యాలలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులలో ఒకరైన సోంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ కుటుంబాల ఆహ్వానంపై శుభకార్యాలలో పాల్గొని, మానవీయతతోపాటు సామాజిక విలువలకు ప్రాధాన్యతనిచ్చే నాయకుడిగా తన పాత్రను మరింత బలపరిచారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమవుతూ వారి అవసరాలు, అభిరుచులు తెలుసుకుంటూ వారిలో నమ్మకం పెంచే విధంగా వ్యవహరించారు.





## వైభవంగా బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న భువనగిరి బిఆర్ఎస్ ఇంచార్జీ క్యామ మల్లేష్**
**బీరప్ప పండుగతో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మిక శోభ**

**యాచారం, మే 26 (ప్రజాజ్యోతి):** మల్కీజుగూడలో బీరప్ప స్వామి పండుగతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుంది. కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బీరప్ప స్వామి కామరాతి దేవాలయంలో ఈనెల 23 నుంచి 29 వరకు నిర్వహిస్తున్న బీరప్ప స్వామి పండుగ ఉత్సవాల్లో భాగంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవిల కళ్యాణ మహోత్సవం భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ క్యామ మల్లేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గొల్ల కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి మల్లేష్ అన్నారు. మానవ దైనందిన జీవితానికి మానసిక ప్రశాంతత ఆధ్యాత్మిక చింతనను చేకూర్చేవి దేవాలయాలే అన్నారు. కళ్యాణాన్ని వీక్షించేందుకు పరిసర గ్రామాల్లోని భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర యాదమ్మ, మాజీ ఎంపిటిసి శారద శంకర్, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, నిర్వాహకులు చీర శేఖర్, గౌరారం వెంకటరెడ్డి, కోలన్ అనంతరెడ్డి, వరి కుప్పల సుధాకర్, బోడ అబ్బయ్య, ప్రజలు భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రాజేంద్రనగర్, మే 26 (ప్రజా జ్యోతి) గుర్తు తెలియని వ్యక్తి అమృతదేహం లభ్యమైన ఘటన ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంషాబాద్ లోని జాతీయ రహదారి ఫ్లైవర్ కింద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి ఎస్ బావార్చి హోటల్ ముందు ఉన్న ఫ్లైవర్ కింద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఆర్జీఐఏ పోలీసులు, క్లూస్ టీం బృందం మృతదేహం వద్దకు చేరుకొని దర్యాప్తు చేశారు గుర్తు తెలియని వ్యక్తి మృతుడి వయసు 60 సంవత్సరాలు ఉంటుందని అన్నారు. మృతుడి వద్ద ఏమైనా ఆనవాళ్లు ఉన్నాయని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం ఉస్మానియా ఆస్పత్రికి నుంచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి గురించి ఎవరికైనా వివరాలు తెలిస్తే ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు.



# ఓపెన్ నాలా పూడిక తీత తీసి వ్యర్థాలను గాలికి వదిలేశారు

- 15 రోజులు గడుస్తున్న నాలా వ్యర్థాలను తీయకుండా నిమ్మకు నీరెత్తని జిహెచ్ఎంసి అధికారులు
- అవస్థలకు గురవుతున్న వాహనదారులు, పాదాచారులు
- పూడిక వ్యర్థాలను వెంటనే తొలగించాలి
- వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి...... స్థానికుల డిమాండ్



**బాలానగర్, మే 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారిపై ఉన్న ఓపెన్ నాలా పూడిక తీత (డీసిల్టింగ్) పనులను డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ నేపథ్యంలో పనులు పూర్తి చేసి గత పదిహేను రోజులు గడిచినా ఇప్పటికీ పూడిక తీసి అలాగే వదిలేశారు. ప్రధాన రహదారి కావడంవల్ల ప్రజలు రాకపోకలకు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఓపెన్ నాలా పూడికతీత పనులను మాన్సూన్ కు ముందుగానే పూర్తి చేసి నప్పటికీ డీసిల్టింగ్ వ్యర్థాలను అలాగే వదిలేశారని, దీంతో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తిచేస్తే వర్షాకాలంలో వచ్చే వరద నీరు అంతా సజావుగా దిగువకు వెళ్ళిపోతుంది కాబట్టి లోతట్టు ప్రాంతలవారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. పూడికతీత పనులు సకాలంలో పూర్తి చేసి వరద నీరుతో కాలనీలు ముంపుకు గురవ్వకుండా చూడాలని స్థానికులు ప్రజలు అధికారులకు సూచించారు. రానున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ఏఈ డి.కవిత, వర్క్ ఇన్స్పెక్టర్ సి.రాములు అధికారులు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని సంబంధించిన అధికారులను కోరారు.

# పద్మశాలిపురంలో స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలి

- బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ వెంకటేష్



**రాజేంద్రనగర్, మే 26 (ప్రజా జ్యోతి):** పద్మశాలిపురంలో స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ వెంకటేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పద్మశాలి పురం లో ఉన్న స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలిపురంలో దాదాపు గా 30వేయిల నుండి 40 వేయిల జనాభా వున్నా ప్రాంతములో స్మశాన వాటిక ఉన్నది, ఆ స్మశాన వాటికలో సరైన వసతులు మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు.అక్కడ సరిగ్గా కాంపౌండ్ వాల్ లేక అందులో వేసిన బోర్ కీ సంబంధించిన స్టాటర్,కరెంటు వైర్ లు దొంగలు రాత్రి సమయములో లోపలకు వచ్చి దొంగతనంగా ఎత్తుకెళ్తున్నారు, ఎన్ని సార్లు మేము రిపేర్ చేసిన అలాగే చేస్తున్నారు, అక్కడ స్నానాలకోసం డ్రమ్ములు పెట్టుకొని నీటిని కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి అని అన్నారు. 90%పేదవారు నివసించే ప్రాంతము కావున తమరు ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ ఏర్పాట్లు చేయాలన్నారు. సామాన్య ప్రజలకు అవి వినియోగించుకునే విధంగా చేసి అక్కడ ఉన్న మహిళా సంఘాలకు కానీ లేదా కుల సంఘాలకు కానీ బాధ్యతలు ఇవ్వలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మైలార్దేవుపల్లి డివిజన్ యూత్ అధ్యక్షుడు రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, సూర్యం, అశోక్ కుమార్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు



**నందిగామ, మే 26(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ నియోజకవర్గంలో విడుదలవారీగా నిరుపేదలు అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల, కాశీ రెడ్డి గూడ, కడియాల గుట తండా లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బన్సీ లాల్, ఎంపిఓ జయంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరోజ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య గౌడ్,శేఖర్ గౌడ్,అర్జున్ రాజు నాయక్, లక్మన్, నర్సింలు పరిశురాం, జగన్,అంజయ్య, చింటూ, రాజు,మల్లేష్, రాజు గౌడ్, మల్లేశ్,రాఘవేందర్ రెడ్డిమాధవ రెడ్డి, శివ కుమర్,లింగం, దర్శన్ గౌడ్,ఆంజనేయులు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని నివాసంలో కలిసిన నాయి బ్రాహ్మణ ఉద్యమ నాయకుడు పంబి శ్రీనివాస్ నాయి

**కుత్బుల్లాపూర్ మే 26(ప్రజా జ్యోతి)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం కలిసి నాయి బ్రాహ్మణ సమస్యలను వివరించిన నాయి బ్రాహ్మణ ఉద్యమ నాయకుడు పంబి శ్రీనివాస్ నాయి ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సన్నితులైన మదన్ నాయి వారు సహకారంతో రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇతర కులస్తులు విచ్చలవిడిగా సెలూన్ బార్బర్ షాప్ పెట్టి నాయి బ్రాహ్మణుల కడుపు కొడుతున్నారు. సెలూన్ పెడుతున్న వారిని ఏమనలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నుంచి ఏదైనా జీవో ఉందా అని తిరిగి మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. అనంతరం మదన్ నాయి నాయకత్వంలో త్వరలో ప్రత్యేక జీవ కోసం నాయి బ్రాహ్మణ చేస్తున్న తరుణంలో భాగస్వామ్మి అవుతానని ప్రత్యేక జీవో తేవాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు మదన్ నాయి అన్నారు. రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాత ఆయన పరిపాలనలో కచ్చితంగా నాయి బ్రాహ్మణులకు అన్ని విధాలుగా ఆదుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకం

**లైసెన్సు సర్వేయర్ల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , మే 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన చట్టం భూభారతిలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ జిల్లా మహిళా సమైక్య భవన్లో లైసెన్సు సర్వేర్లు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ వ్యక్తికి ఆధార లాగా భూమికి భూదార్ ఉందని, భూమిలోని ప్రతి కమతానికి మ్యాప్ కీలకం కావడంతో సర్వేయర్లు చాలా అవసరం అన్నారు. క్షేత్రస్థాయిలో సర్వేయర్ పని కీలకమని, భూమి క్రయ విక్రయాల్లో,భూ బదిలాయింపుల్లో, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, సరిహద్దుల నిర్ణయం లో, మ్యాపుల తయారీలో, సర్వేయర్ల కీలక భూమిక అన్నారు. జిల్లావ్యాప్తంగా 298 మంది లైసెన్సు సర్వేర్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో 166 మందిని మొదటి దశలో శిక్షణ కార్యక్రమం అందిస్తున్నామన్నారు. మిగతా 132 మందిని రెండవ దశలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సర్వేయర్లు



ఈ 50 రోజుల శిక్షణ కార్యక్రమంలో సాంప్రదాయ, నూతన, టెక్నాలజీ సర్వేలను నేర్చుకోవాలన్నారు. సర్వేలలో టెక్నాలజీని జోడించాలన్నారు. సర్వేయర్లు సర్వేలపై మంచి జ్ఞానాన్ని సంపాదించుకావాలన్నారు. రైతుల సమస్యలపై మీకు ముఖ్యమైన బాధ్యతలు నిర్వర్తించ బోతున్నారని వాటిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న సర్వేయర్లకు స్టేషనరీ ఫైల్ లని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ డి సర్వే ల్యాండ్ రికార్డు ఐనేష్, సంబంధిత అధికారులు,లైసెన్స్ సర్వే యర్లు , తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా బసవేశ్వరుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి





**మహేంద్ర కాలనీ లింగాల సమాజ అధ్యక్షులు అశోక్ చంద్రే**

**సంగారెడ్డి , మే 26 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** మహాత్మా బసవేశ్వరుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, మహేంద్ర కాలనీ లింగాల సమాజ అధ్యక్షులు అశోక్ చంద్రే అన్నారు. సోమవారం జహీరాబాద్ లింగాయత్ సమాజ్ నాయకులు హు గ్గేల్లి వై జంక్షన్ జహీరాబాద్ నూతనంగా ఆవిష్కరించిన విశ్వగురు బసవన్న విగ్రహానికి పూలమాలలు వేసి బసవేశ్వరునికి పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ చంద్రే మాట్లాడుతూ సమాజంలో బసవేశ్వరుని లాంటి మహాత్ముడు మరొకరు ఉండరని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించి సేవలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో %ణజమీా% చైర్మన్ శివకుమార్, తెలంగాణ రాష్ట్రీయ బసవదల అధ్యక్షులు శంకరప్పపాటిల్, నారాయణఖేడ్ రాష్ట్రీయ బసవ దళ అధ్యక్షులు మైకోడ్ నాగేష్,మరియు సునీల్పుండేకర్ ,విశ్వనాథ్ కాంట్రాక్టర్ ,నాగన్న,మణికప్ప, గుండప్ప లు పాల్గొన్నారు.



# గ్రీన్ ఇండియా హరితసేన మండల ఇన్చార్జిగా పృథ్వీరాజ్

**చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి):** గ్రీన్ ఇండియా హరిత సేన చేవెళ్ల మండల ఇన్చార్జిగా పృధ్వీరాజ్ ను నియమించారు. చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామానికి చెందిన పూలపల్లి పృధ్వీరాజును చేవెళ్ల మండల హరిత సేన ఇన్చార్జిగా నియమించారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ హరిత సేనలో భాగంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పృధ్వీరాజ్ మాట్లాడుతూ... చేవెళ్ల మండల హరితసేన ఇంచార్జిగా అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్ కో ఫౌండర్ రాఘవేందర్ గ్రీన్ ఇండియా చాలెంజ్ సెక్రెటరీ అమృత లాల్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉద్యమంలా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. పుట్టినరోజులు పెళ్లి రోజు ఇతర పండుగ రోజుల సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, ఊరడి రాంప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఎల్లన్న, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్, ఉపేందర్ రెడ్డి, సైఫ్ అలీ ఖాన్, మహమ్మద్ అసిఫ్, అభిషేక్ కార్తీక్ పాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలి: బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మే 26 (ప్రజాజ్యోతి):** గొల్ల కురుమలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.ప్ర ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని గొల్ల కురుమల సమస్యలను విస్మరించిందని, రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించడంలో విఫలమైందని మండిపడ్డారు బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలు 21 శాతం ఉన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యాదవ కురుమలకు మొండి చేయి చూపించిందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమల సమస్యలపై శ్రద్ధ చూపి సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రిత్వ పదవిలో గొల్ల కురుమలకు స్థానం కల్పించకపోవడం విడ్డూరానికి గురిచేసిందని అన్నారు. గొల్ల కురుమల సమస్యలు తీరాలంటే గొల్ల కురుమలకు మంత్రి పదవిలో స్థానం కల్పించాలని బేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో గొల్ల కురుమలకు సీట్లు కేటాయించాలని అన్నారు. నామినేటెడ్ పదవులు కూడా కల్పించాలని గొల్ల కురుమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని అన్నారు. బీసీ కులాలకు దామాషా పద్ధతిన మంత్రి పదవుల్లో స్థానం కల్పించాలని, అదే విధంగా నామినేట్ పదవిలో కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.



## అభయ ఆంజనేయ స్వామి విగ్రహానికి లక్ష విరాళం ఇచ్చిన కొమిరిశెట్టి సాయి బాబా

**శేరిలింగంపల్లి, మే 26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ మధురానగర్ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహానికి ? 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణ మూర్తి, కిషోర్, అవినాష్, వినయ్, సంగమేష్, సంతోష్, లడ్డు, కాలనీవాసులు తదితరులుపాల్గొన్నారు.

## నార్సింగి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డులో రోడ్డు ప్రమాదం

**గుర్తు తెలియని వాహనం ఢీకొని, గుర్తు తెలియని వ్యక్తి మృతి**

**రాజేంద్రనగర్, మే 26 (ప్రజా జ్యోతి)** గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట టోల్ ప్లాజా సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట టోల్ ప్లాజా ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి పరారయ్యారని డయల్ 100 కు ఫోన్ రావడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా గుర్తుతెలియని వ్యక్తి మృతుడి వయసు 30 సంవత్సరాలు ఉంటుందని అతనిని గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో మృతుడి తలకు తీవ్ర గాయాలై ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే నార్సింగి పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని ఫోన్ నెంబర్ 9490617189, 8712663115 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

## ప్రజావాణికి 69 దరఖాస్తులు

**సంగారెడ్డి , మే 26 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు , చంద్ర శేఖర్, మధురి లతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖా స్తులను స్వీకరించారు. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## నా ఖేడ్ శాసనసభ్యుల ఆదేశాలు జారి చెడిన రోడ్డు మరమ్మతు.. షురూ.

**పనులను పర్యవేక్షించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్**

**కల్హే ర్. 26.మే. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షానికి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రోడ్లపై అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో ద్విచక్రవాహనదారులకు. మరియు పాదచారులకు ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని బసవేశ్వర చౌక్, శివాజీ చౌక్, రాజీవ్ చౌక్ లలో ఏర్పడిన గుంతలను సోమవారం జాతీయ రహదారి సిబ్బంది గుంతలను పుడ్చి, మరమ్మతులు చేశారు. ఈ పనులను మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ పర్యవేక్షించారు.. అలాగే నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలు మండల కేంద్రాలకు చెడిపోయిన రోడ్డు మార్గాలు చాలా ఉన్నాయి అని జాతీయ రహదారి నుంచి మండల కేంద్రమైన కల్హే ర్ వరకు రోడ్డు చాలా అద్వాన స్థితిలో ఉందని నారాయణ్ఖేడుకు ఆదర్శంగా తీసుకుని మా యొక్క రోడ్ల మరమ్మత్తు



పనులు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

## రైతులకు జిలుగుల పంపిణీ వ్యవసాయక సంచాలకులు జి రమాదేవి

**సంగారెడ్డి ,మే 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** జోగిపేట డివిజన్ వ్యవసాయక కార్యాలయం లో ఈరోజు రైతులకు జిలుగుల పంపిణీ చేయడం జరిగింది. మండలంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులకు జిలుగులు విత్తనాలు 50% రాయితీతో రైతులకు అందించడం జరుగుతుందని వ్యవసాయక సంచాలకులు జి రమాదేవి తెలియజేశారు. డివిజన్ పరిధిలో ఆందోల్, పుల్కల్, హత్నూర, వట్టిపల్లి, పరిధిలో వ్యవసాయ కార్యాలయంలో జిలుగులు నిలువ అందుబాటులో ఉన్నాయి రైతులకు ఎవరికైనా కావలసినవారు ఆయా మండల వ్యవసాయ కేంద్రాలలో విత్తనాలు జిలుగులు స్టాకు నిల్వ ఎక్కువగా ఉంది. ఒకవేళ సరిపోలేని పక్షంలో జిల్లా వ్యవసాయ అధికారుల వద్ద విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. కావలసిన రైతులు మీ మీ మండలాలలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. వీటిని




వాడడంలో రైతులకు పంట దిగుబడులు పెరుగుతాయని ఈ సందర్భంగా ఆమె తెలియజేయడం జరిగింది. వ్యవసాయ అధికారులు శ్రీహరి, లక్ష్మీకాంత్ మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్లు, చిట్యాల మధు, తుడుం యాదయ్య, అశోక్, కాలేదు,రొయ్యల శీను, హనుమంత్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# ఇండ్ల పట్టాలు వచ్చేవరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుంది

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు**

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 26 (ప్రజా జ్యోతి) :** సొంతింటి కల సాకారం చేసుకోవడానికి భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు వచ్చేవరకు సిపిఐ రాష్ట్ర పార్టీ అండగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధి లోని రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 భూదాన్ భూమిలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్న విషయం విధితమే. ఈ క్రమంలో ఇటీవల గుడిసెలు వేసుకున్న ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుని వందలాది నిరుపేద కుటుంబాలు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డాయి. ఈ క్రమంలో సిపిఐ ఖమ్మం కొత్తగూడెం జిల్లా సమితిల,సిపిఐ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధితులకు తమ వంతు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. సోమవారం భూ పోరాట గడ్డపైకి చేరుకున్న సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎండి షామీర్ పాషా, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, భూ పోరాటంలో ముఖ్య భూమిక పోషిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిల చేతుల మీదుగా తమ వంతు సహాయంగా బాధితులకు వ(స్త్రా)లు, వంట సామాగ్రి,దుప్పట్లు,ఇతర సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పార్టీ అని ఎన్ని అడ్డంకులు అవాంతరాలు ఎదురైన నిరుపేదలందరికీ ఇండ్ల పట్టాలు అందించే వరకు తాము అండగా ఉంటామన్నారు. గత రెండున్నర సంవత్సరాల పైగా విద్యుత్ సౌకర్యం మంచినీటి సౌకర్యం లేకపోయినా, ఎండ వాన చలి లెక్కచేయకుండా గుడిసెల్లో పండు ముసలి నుండి చిన్నపిల్లల వరకు కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడ నివాసం ఉండడం నిరుపేదల పట్టుదలకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర్ హరి సింగ్ నాయక్, భూ పోరాట నాయకులు పొన్నాల యాదగిరి, వట్టి నవనీత, కాటి అరుణ, చల్లా నారాయణరెడ్డి, సైదులు ముదిరాజ్, సాయి నీ వీరేష్, శ్రీదేవి, సక్రు నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.






## 119 డివిజన్ లో అక్రమ వసూల్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్. మే.26 (ప్రజా జ్యోతి :** జిహెచ్ఎంసి లో పన్నులు వసూలు చేసేవారు సాధారణ ప్రజల వద్ద బలవంత పు వాసులు చేస్తున్నారని 119 డివిజన్ బీజేపీ నాయకుడు అనుగుల తిరుపతి ఆరోపించారు ఆస్తి పన్ను చెల్లించే ప్రజల వద్ద వారికి వచ్చే బిల్లును తక్కువ విలువను వసూలు చేసేందుకు ప్రజల నుండి డబ్బులు డిమాండ్ చేస్తు వేధిస్తున్నారని అయన జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ అపూర్వ్ చౌహాన్ కు సోమవారం ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .. బోర్‌వెల్ నీటిలో కలిసిపోయే డ్రైనేజీ లైన్,చెత్తను తొలగించినా వారాల తరబడి రోడ్లపైనే వదిలివేయడం వల్ల అనారోగ్య ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.అదేవిదంగా తమ ప్రాంతంలో వీధి దీపాలు పనిచేయడం లేదని,మ్యాన్‌హోల్స్ దయనీయ స్థితిలో ఉన్నాయి.చత్రిగడ్డ,పురావస్తు శాఖ భూములలో అనధికార నిర్మాణాలు ఇప్పటికీ విపరీతంగా జరుగుతున్నాయని, అన్నారు మున్సిపల్ శాఖ నిషేధిత భూములకు అక్రమంగా అసెస్‌మెంట్ నంబర్‌లను కేటాయిస్తోందని,కూకట్‌పల్లి డివిజన్‌లోని పాత బోయిన్‌పల్లిలోని హైటెన్షన్ రోడ్డు వద్ద,చాలా పాత నీటి ట్యాంక్ ఉందని,దానిని కూల్చివేసి,కొంతమంది ఆ భూమిని ఆక్రమించుకుని,భూ కబ్జాదారుల నుండి ఆ భూమిని అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.పాత బోయిన్‌పల్లి బస్టాప్ డంపింగ్ యార్డుగా మారిందని,ప్రజలు చెత్తను అంతటా వేస్తున్నారని,ప్రైవేట్ వాహనాలను బహిరంగ ప్రదేశంలో పార్క్ చేస్తున్నారని,గత కొన్ని దశాబ్దాలుగా శిథిలావస్థలో ఉన్న బస్టాప్‌ను పునరుద్ధరించాలని కోరారు.వీలైనంత త్వరగా 119డివిజన్ లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

## కూలీలను పనినుంచి దూరం చేసేందుకే కొత్త విధానాలు

**యాచారం, మే 26 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం కలెక్టరేట్ వద్ద మే 30న జరిగే ధర్నాను విజయవ్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మాల్ లో ఉపాధి హామీ పనులు నిర్వహించే కూలీలతో నాయకులు ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అంజయ్య మాట్లాడారు. గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. కూలీలను పని నుండి దూరం చేయడానికి అనేక కొత్త విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఈ క్రమంలో డ్రోన్ యంత్రాల ద్వారా కూలీలపై నిఘ పెట్టిందన్నారు. రెండు సార్లు ఫోటోలు దిగి ఆన్లైన్లో అప్లోడ్ చేస్తేనే డబ్బులు వస్తాయనడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూలీలకు వెంటనే బకాయిలు విడుదల చేయాలని ఏడాదిలో 200 పని దినాలు, రోజు కూలి రూ. 600 ఇవ్వడంతో పాటు కూలీల సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు ఈనెల 30న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో కూలీలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలి

- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే. నారాయణ
- చేవెళ్లలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన సేవాదళ్ శిక్షణ శిబిరం ప్రారంభించిన నారాయణ

**చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం నక్సలైట్లతో శాంతి చర్చలు నిర్వహించి వారి సమస్యను పరిష్కరించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశాడు.సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జన సేవాదళ్ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం సిస్ ఫైర్ తక్షణమే ఆపేసి నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశాడు.నక్సలైట్ల సమస్యను ఒక సైద్ధాంతిక రాజకీయ సమస్యగా చూడలే కానీ తీవ్రవాద సమస్యగా పరిగణించకూడదని ఆయన హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారా నక్సలైట్ల సమస్యను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని నక్సలైట్లను చంపి నక్సలైట్ ఫ్రీ ఇండియా గా కేంద్ర హోం మంత్రి అనడం అవివేకంతో అన్న మాటలు అని అన్నారు.దేశ ప్రజాస్వామ్య మరియు లౌకిక విలువలను కాపాడటానికి దృఢ సంకల్పంతో పోరాడాలని జన సేవా దళ్ సభ్యులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు, జనసేవ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, గోశిక మోహన్, మారుపాక అనిల్ కుమార్, శంకర్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే ధర్మేంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగరావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కే రామస్వామి, సిపిఐ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఏం ప్రభు లింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, చందు, యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాత రాజు, నరసింహ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్ గౌడ్, బి సుభాన్ రెడ్డి బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు జే అంజయ్య ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, బిటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి, నాలుగు మండలాల కార్యదర్శులు ఏం సత్తిరెడ్డి, సుధీర్, శ్రీనివాస్, జంగయ్య ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, మీనాక్షి, కృష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో మల్కాపూర్ వార్డులో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పాల్గొని ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి, ముగ్గు వేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ మాట్లాడుతూ... ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో 15 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వారికి ప్రొసీడింగ్స్ అందజేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు అధికారుల సూచనలు పాటిస్తూ నిర్మించుకోవాలన్నారు. 60 గజాల లోపు మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బక్కా రెడ్డి రవీందర్ రెడ్డి, యాదిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరేందర్ గౌడ్, శివరాజ్, ప్రభాకర్ రెడ్డి, స్వప్న, షరీఫ్, యూసఫ్ మూస జంగయ్య హనుమంత్ రబ్బని మల్లారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రమటోడ్చే చెమటోడ్చే రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించవద్దు

**యాచారం, మే 26 (ప్రజాజ్యోతి):** నకిలీ విత్తనాల నియంత్రణలో వ్యవసాయ శాఖ పోలీసు శాఖ సమన్వయంతో పనిచేస్తుందని రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏడిఏ సుజాత అన్నారు. యాచారం రైతు వేదికలో వ్యవసాయ శాఖ పోలీసు శాఖ సౌజన్యంతో సోమవారం వానాకాలం పంటల (2025) సాగుపై యాచారం, మంచాల మండలాల ఆదికృత ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడారు. రాబోయే వర్షాకాల సీజన్ కి రైతులు విత్తనాలు కొనుగోలు చేసేందుకు రైతులు గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని సూచించారు. పంట ఉత్పాదకతలో రైతులు ఆరుగాలం ఎంతగానో శ్రమటోడ్చి చెమటోడ్చి పనిచేస్తారని ఎరువుల డీలర్లు స్వార్థ ప్రయోజనాలకు కక్కుర్తి పడి నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులు విక్రయించవద్దని అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లు తేలితే పీడీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. డీలర్లు విధిగా తమ రికార్డులు సరిగ్గా చూసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పోలీసు శాఖ సహకారంతో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మకుండా పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు ఆదేశించారు. రైతులకు విత్తనాలు ఎరువులు విక్రయించడం వ్యాపార దృక్పథంతో భావించవద్దని సామాజిక బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ శాఖ నిబంధనల మేరకు రైతులకు సేవలు అందించాలన్నారు. ప్రతి సీజన్లో డీలర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పొరపాట్లకు తావు ఇవ్వొద్దన్నారు. సమావేశంలో ఎంఏఓ రవినాథ్, పోలీసు అధికారులు, డీలర్లు ఉన్నారు.



## దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ ట్రాన్స్ జెండర్ ఫిర్యాదు

అబ్దుల్లాపూర్ మెట్టు మే 26 (ప్రజా జ్యోతి) సంపత్ నికిత అనే ట్రాన్స్ జెండర్ (32) అబ్దుల్లాపూర్మెట్ మండలం చర్చి రోడ్డు లోని వివేకానంద విగ్రహం దగ్గర నివసిస్తుంది. మనసురాబాద్ కు చెందిన శ్రీను (25)కార్మికుడు. వీరిద్దరి మధ్య గత నాలుగు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడి ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. శ్రీను ప్రవర్తనలో మార్పు రావడంతో 10 నెలల నుండి సంపత్ నికిత అతనికి దూరంగా ఉంటుంది. ఈ క్రమంలో ఈ నెల 23న శుక్రవారం రాత్రి ఒంటి గంటన్నరకు శ్రీను ఆమె ఇంటికి వచ్చి ఆమెతో గొడవకు దిగడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో శ్రీను ఆగ్రహంతో ఊగిపోతూ కుర్చీతో ఆమెపై దాడి చేయడమే కాకుండా రాయితో కిటికీ అద్దాల్ని పగలగొట్టి, ఆమె స్కూటీకి నిప్పు అంటించి అక్కడినుండి పారిపోయాడు.దీంతో సంపత్ నికిత సోమవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో శ్రీను పై ఫిర్యాదు చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపారు.

## ఫతేపూర్ రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలి

చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి): చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి నుండి పత్తేపూర్ వెళ్లే రోడ్డు మరమ్మత్తుల గురించి పాలకులు పట్టించుకోవడం లేదని సేవ ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ కుమార్ అన్నారు. సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణిలో రోడ్డు మరమ్మత్తుల గురించి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శంకర్పల్లి మున్సిపల్ నుండి ఫతేపూర్ వరకు ఏర్పడిన గుంతలను పూడ్చడంలో పాలకులు అధికారులు పూర్తిగా విఫలం చెందారని అన్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేసిన పాలకవర్గం అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఈ రోడ్డును బాగు చేయకపోవడంతో శంకర్పల్లి కి చెందిన వ్యక్తి పర్వేద గ్రామనికి చెందిన మహిళ ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఈ రోడ్డు గుండా ప్రతిరోజు రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య రాకపోకలు కొనసాగిస్తారని రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు చూసైనా వారు ఈ సమస్యపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి ఆర్ అండ్ బి అధికారులను పిలిపించి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మత్తులను చేపట్టేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ప్రారంభోత్సవాలకు రావడం కాదని రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చడం తమ విధి బాధ్యతగా గుర్తించాలని సూచించారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి గుంతలలో నీరు నిలిచితే ప్రమాదాలు జరుగుతాయని ఆయన గుర్తు చేశారు. ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టకపోతే మహనీయుల విగ్రహాల ముందు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాస్తారోక నిరాహారదీక్ష చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# భువనగిరి జిల్లాకు బెల్లి లలిత పేరు పెట్టాలి

హైదరాబాద్, మే 26 (ప్రజా జ్యోతి) : తెలంగాణ మలిదశ ఉద్యమకారులు బెల్లి లలిత జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలని, యాదాద్రి భువనగిరి జిల్లాకు బెల్లి లలిత పేరు పెట్టాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బెల్లి లలిత 26వ వర్ధంతి సభ బీసీ జన చైతన్య వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కదారి కాశీం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. అనంతరం బెల్లి లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద పెట్టాలన్నారు. బెల్లి లలిత జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి పురుడు పోసిన బెల్లి లలిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెల్లి లలితను హత్య చేసిన నిందితుల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం బహిర్గతం పరచాలన్నారు. బెల్లి లలిత వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జన




చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, బొడ్డుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, సిసా వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త చక్రపాణి గౌడ్, చెంచల నర్సింగ్ రావు, బోడుప్పల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప, మరాఠీ మత్స్యగిరి, చిందం రాజు,ప్రసాద్ రెడ్డి, క్రాంతి కుమార్, సత్యనారాయణ, కనేబోయిన సురేష్ యాదవ్, ఆసర్ల మధు, కట్ట వీరేందర్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణాచారి, ప్రసాద్ యాదవ్, పలువురు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి): అర్హులైన ప్రతి పేదవాని సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి కేశవరం పోతుగల్ షాబాద్ కక్కులూర్ అంతారం గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభించారు. సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ...పేదలకు, బడుగు వర్గాల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని, గత ప్రభుత్వం ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. సన్న బియ్యం పథకంతో పేదల కళ్ళల్లో సంతోషం చూసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తుందని తెలిపారు. కక్కులూరు గ్రామంలో షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ ఆధ్వర్యంలో సన్న బియ్యంతో చేసిన



భోజనాన్ని స్థానిక నాయకులతో కలిసి తిన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పామేన నర్సింలు, మంగలి చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ అధ్యక్షులు పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, వేణు, భార్గవ్ రామ్ సుభాష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు శ్రీరామ్ రెడ్డి, బుచ్చన్న యాదగిరి, తొంట రామచందర్, చల్ల సంతోష్ రెడ్డి, మద్దూరు మల్లేష్, చంద్రయ్య అస్మత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

మహబూబ్ నగర్ మే 26 ( ప్రజా జ్యోతి ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని, పోలీస్ సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉండేవిధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అన్నారు. ప్రతి సోమవారం జిల్లాలో పోలీసులు నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది ప్రజలతో నేరుగా భేటీ అయ్యారు. వారు తీసుకువచ్చిన సమస్యలు, ఫిర్యాదులు తన సమక్షంలో పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని మర్యాదగా ఆదరిస్తూ వారి వినతులను పూర్తిగా విన్న తర్వాత అవసరమైతే వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూకు సంబంధించిన భూ సమస్యల విషయంలో సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకొని వ్యవహరించాలన్నారు. ఎస్పీ ఆఫీస్కు, పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తుల అవసరం లేకుండా ప్రత్యక్షంగా తమ సమస్యలు వివరించాలని, పోలీస్ శాఖ ప్రజలతో నేరుగా వ్యవహరించేందుకు సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు.



## ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారంగా పరిష్కరించాలి:జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు



**గద్వాల మే 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** శాంతి భద్రతల సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ లకు వచ్చే పిర్యాదు దారులకు చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన16 అర్జీలను జిల్లా ఎస్పీ డి.ఎస్పీ,సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి పరిశీలించిన అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆయా పిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలని,వచ్చిన పిర్యాదుల పై ఎలాంటి అలసత్వం చూపకుండా చర్యలు తీసుకుని,ఆయా పిర్యాదుల పై చేపట్టినా పురోగతిని పిర్యాదు దారులకు తెలియజేయాలని అన్నారు.సోమవారం వచ్చిన పిర్యాదులలో గొడవలకు సంబంధించి-06 ఫిర్యాదులు,భూ వివాదాలకు సంబంధించి-05 ఫిర్యాదులు,కుటుంబ తగాదాలకు సంబంధించి-01ఫిర్యాదు,గ్రామంలోని పందుల వల్ల పంట పొలాలు నాశనం అవుతున్నాయని-01 పిర్యాదు,ఇతర అంశాలకు సంబంధించి-03 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

## ప్రజావాణికి 36 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే26:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు.ప్రజావాణి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 36 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, జడ్. పి. సి. ఈ. ఓ. శైలేష్ కుమార్ కు అందజేశారు.ఫిర్యాదులను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎ. ఓ. జయసుధ,డీ ఆర్ డీ వో మొగులప్ప,వివిధ శాఖల అధికారులు,పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలి:మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే26:** ఆన్ నోన్ నంబర్ల నుంచి ఫోన్ చేసి నేను మద్దూరు ఎస్.ఐ.ని అని చెప్పి డబ్బులు పంపించాలని మద్దూరు పట్టణ వ్యాపారస్తులను,జ్యూవెలరీ షాప్ ల యజమానులను కొందరు అపరిచిత వ్యక్తులు (సైబర్ నేరగాళ్లు) భయ పెట్టిస్తున్నారని, ఆలాంటి ఆన్ నోన్ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ పై పట్టణ వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండాలని మద్దూరు ఎస్.ఐ. విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని రోజుల క్రితం నుండి నేను మద్దూర్ ఎస్సైని మాట్లాడుతున్నానని ఎస్ఐ పేరిట సైబర్ నేరగాళ్లు అన్నోన్ నెంబర్ నుండి కాల్ చేసి డబ్బులు పంపించాలని లేదంటే కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని అలా డబ్బులు ఎవ్వరూ అడగరని ప్రతి ఒక్కరు గ్రహించాలని తెలిపారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ విజయేందిర బోయి

**- ప్రజావాణికి 116 ఫిర్యాదులు**



**మహబూబ్ నగర్, మే 26 ( ప్రజా జ్యోతి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 116 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించి పలు అంశాలపై సూచనలు చేశారు. వర్షా కాలంలో వ్యాధులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రత లోపం, నీరు నిల్వ ఉండడం కారణంగా దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, తదితర వ్యాధులు, నీటి కలుషితం వలన డయేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. వచ్చే 5 రోజుల పాటు విస్తృతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపాలిటీ, పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలలో, గ్రామాల్లో, రోడ్ల వెంబడి, ముఖ్యంగా పట్టణంలలో ఓపెన్ ప్లాట్ లలో చెత్త ను తొలగించాలని అన్నారు.అదేవిధంగా మురుగు నీటి కాలువలను శుభ్రం చేయాలని అన్నారు త్రాగు నీటి వనరులు క్లోరినేషన్ చేయాలని,త్రాగు నీటి సరఫరా పైపు లైన్ లు లీకేజి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ,పంచాయతీ అధికారులను ఆదేశించారు. సూచించారు. దోమలు నివారణకు ఫాగింగ్ చేయాలని సూచించారు. విద్యుత్ పోల్ లు, విద్యుత్ సరఫరా తీగలు చెట్లు అడ్డం లేకుండా చూడాలని కోరారు. చెరువులు, కుంటలు వరద నీరు చేరి గండి పడితే తగిన చర్యలు తీసుకునేలా ఇరిగేషన్ అధికారులు, రోడ్లు తెగిపోతే అర్%ు%బి, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని, అన్నారు. ఫ్లడ్ రిపేర్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం కింద ఆయా మండలం లలో పెండింగ్ దరఖాస్తులు బ్యాంకర్ల ఆమోదంతో వెంటనే పంపించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గ్రౌండింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాల వలన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలులో రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా చూడాలని డి.అర్.డి. ఓ,డి.సి. ఓ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసి తూకం వేసిన తర్వాత మిల్లులకు వెంటనే రవాణా చేయాలని సూచించారు. ఈ సమావేశం లో జడ్.పి.సి.ఈ. ఓ వెంకట రెడ్డి, డి.అర్.డి.ఓ నర్సింహులు, డి.సి.ఓ శంకరా చారి, అర్.డి.ఓ నవీన్, నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలి

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు**



**కల్వకుర్తి మే 26 (ప్రజా జ్యోతి):** రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ఆంజనేయులు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈరోజు వరకు రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం కింద మూడు విడతలు గా ఇవ్వాల్సి ఉన్నదని కానీ ఒక విడత మాత్రమే అది కొంతమంది రైతులకు మాత్రమే అందినదని అన్నారు. అంతే కాకుండా 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని అది కూడా సగం సగం మాత్రమే జరిగినదని మరియు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల ధాన్యం కొన్నప్పటికీ తాలు, తడిసిన ధాన్యం పేరుతో క్వింటాలకు 10 ,12 కిలోలు తరుగుతీస్తూ రైతులను దోపిడీకి గురి చేశారని అన్నారు.కావున ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది ముందస్తుగా వర్షాలు కురుస్తున్నాయి విత్తనాలు నకిలీ విత్తనాల పేరుతో రైతులను మోసం చేసే అవకాశం ఉంది కాబట్టి సకాలంలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రంలో పేర్కొనడం జరిగినది. గతంలో సక్రమంగా రుణమాఫీ రైతు భరోసా ద్వారా డబ్బులు అందక ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది కాబట్టి ప్రభుత్వం పట్టించుకోని వెంబడే రైతుబంధు డబ్బులు ఇస్తూ అందరికీ చెప్పిన ప్రకారం రుణమాఫీ చేసి నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ.మల్లయ్య పులిజాల పరశురాములు, సి. బాల్రెడ్డి సిఐటియు భవన నిర్మాణ కర్మ సంఘం నాయకులు శ్రీనివాసులు, ప్రభాకర్ ,రాజు, మరియు ప్రజానాట్యమండలి కళాకారుడు జగన్, సిఐటి నాయకులు మల్లేష్, వెంకటయ్య, జంగయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి మే 26 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని పంచకుల గ్రామానికి చెందిన పెరమళ్ళ వెంకటయ్య అనే భవన కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయాన్ని పంజుగుల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అందించిన వారిలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, భవన కార్మిక సంఘం అధ్యక్షుడు భోజరాజు, శ్రీనివాసులు, జంగయ్య, మాజీ వార్డు సభ్యులు వెంకటయ్య, పెరమళ్ళ గోపాల్, ప్రభాకర్,అంజి, శ్యామ్, హరీష్, రమేష్,రాజు, తదితరులు ఉన్నారు.



# నేడు దిశ సమావేశం

**మహబూబ్ నగర్ మే 26 ( ప్రజా జ్యోతి ప్రతినిధి :** మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ( దిశ) సమావేశం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు, చైర్మన్ డి కె అరుణ అధ్యక్షతన మంగళ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్ ) సమావేశ హాల్ లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు హాజరు కానున్నట్లు కలెక్టర్ ఈ ప్రకటన లో తెలిపారు.

## కాలేజీ విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్ కి వినతి ఇచ్చిన పల్లయ్య



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 26:** జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ వి,రాష్ట్ర నాయకుడు మరియు గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ..చాలా ఏళ్ల నుంచి ఐజ మండలంకు కాలేజీకి సంబంధించిన వసతులు గృహాలు సారిగా లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు దాదాపు ప్రతి సంవత్సరం 1000 మందికి 10 వ తరగతి అయిన వెంటనే ఆపేస్తున్నారు.కాబట్టి తక్షణమే ఐజ మండల కేంద్రమునకు ఎస్సి,బీసీ బాలికల మరియు బాలుర కాలేజీ వసతి గృహాలను మంజూరు చేయాలని గద్వాల జిల్లా కలెక్టర్ బి యం,సంతోష్ కి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పరశురాముడు ఉత్తనూరి,శ్రీనివాసులు రమేష్,మహేష్,నరేష్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 26:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే. కృష్ణ అన్నారు. జిల్లాలోని వివిధ మండలాల మెడికల్ ఆఫీసర్ ప్రజలకు తగు సూచనలు ఇవ్వాలని ఆయన తెలిపారు. వర్షా కాలంలో వ్యాధులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత లోపం నీరు నిల్వ ఉండడం కారణంగా దోమలు వృద్ధి చెంది మలేరియా.డెంగ్యూ. మెదడువాపు చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నీటి కలుషితం వలన డయేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. వర్షాలు విస్తృతంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ గ్రామ పంచాయతీ అధికారులు అందరూ ప్రజలకు సహకరించాలని వారు తెలిపారు. పట్టణాలలో గ్రామాల్లో రోడ్ల వెంబడి ముఖ్యంగా పట్టణంలలో ఓపెన్ ప్లాట్ లలో చెత్త ను తొలగించాలని అన్నారు.మురుగు నీటి కాలువలను శుభ్రం చేయాలని అన్నారు త్రాగు నీటి వనరులు క్లోరినేషన్ చేయాలని త్రాగు నీటి సరఫరా పైపు లైన్ లు లీకేజి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులు ప్రజలకు సహకరించాలని ఆయన తెలిపారు. దోమలు నివారణకు వేపాకుతో పొగ చేయడం వల్ల దోమలను నివారించవచ్చునని ఆయన తెలిపారు. శరీరాన్ని పూర్తిగా కప్పివుంచే దుస్తులను ధరించాలని. తలుపులకు కిటికీలకు జాలీలను బిగించుకోవాలని సాయంత్రం కాగానే తలుపులను కిటికీలను మూసివేయాలి

# భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే26:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి లో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో లైసెన్స్ డ్ సర్వేయర్స్ మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి లో నిరుద్యోగ లైసెన్సుడ్ సర్వే శిక్షణ పొందేందుకు జిల్లాలో ఐటిఐ, సివిల్ ఇంజనీరింగ్ చేసిన నిరుద్యోగులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో మొదటి బ్యాచ్ కింద 109 లైసెన్స్ డ్ సర్వేయర్ల కు సోమవారం నుంచి 50 రోజుల పాటు అనుభవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు హక్కులపై తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.వాస్తవానికి జిల్లాలో చాలా సర్వే సమస్యలు ఉన్నాయని, ప్రతీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధిక సంఖ్యలో భూ సర్వే లకు సంబంధించిన వినతులే ఉంటున్నాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో కేవలం 5 మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారని, ప్రతీ మండలానికి వారు వెళ్లడం చాలా కష్టంగా మారిందన్నారు.ఈ భూ సర్వే సమస్యల పరిష్కారానికి కర్ణాటక రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాన్ని మనం కూడా అమలు చేస్తున్నామని ఆమె తెలిపారు.నిత్య జీవితంలో ఎన్ని మార్పులు, సాంకేతిక మార్పులు, కంప్యూటర్స్, ఇతర సాఫ్ట్ వేర్ టెక్నాలజీలు రోజు రోజుకు కొత్తగా వస్తున్నాయని,టెక్నాలజీ పెరుగుతున్నదని, ఎన్ని మార్పులు జరిగినా కూడా ఈ భూముల విషయంలో మాత్రం సహజంగానే అలాగే ఉన్నామని,అందుకే ఈ భూములను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,ఎలాంటి గెట్టు తగాదాలు



లేకుండా ఉండేందుకుగాను, హద్దులను కాపాడేందుకుగాను, సర్వేయర్ ల కొరత తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం "భూ భారతి" చట్టం ప్రారంభించిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూములు, లావా-దేవిలు, జరిగినప్పుడు సర్వే చేసే హద్దులను నక్షాల్లో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, దీనివల్ల తగాదాలకు చోటు ఉండదని కలెక్టర్ తెలిపారు.నిరుద్యోగ యువతి యువకులు శ్రద్ధగా ఈ ట్రైనింగ్ పూర్తి చేసి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని కలెక్టర్ కోరారు. శిక్షణలో థియరీ, ప్రాక్టికల్ శిక్షణను సర్వేయర్లు ఇస్తారని, శిక్షణలో పాల్గొన్న యువతి యువకులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాకు చెందిన మొదటి బ్యాచ్ 109 మందికి ట్రైనింగ్ ఇచ్చి,ఎగ్జామ్ పెట్టి పాస్ అయిన వారికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం శిక్షణ మెటీరియల్ ను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి గిరిధర్, డీ.ఐ.లు థాను, తయాబ్ సుల్తానా,సర్వేయర్లు రంగయ్య,జయశంకర్, కృష్ణయ్య, రవి, రాజన్న,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయాల్లో రోగికి ప్రాణం పోసేది అంబులెన్స్ పైలెట్

**గద్వాల మే 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గద్వాల పట్టణంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలోని 108 అంబులెన్స్ కార్యాలయంలో సోమవారం పైలెట్ దినోత్సవ వేడుకలను కేక్ కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నమయ్య మాట్లాడుతూ,ప్రమాద సంఘటన స్థలంలో క్షతగాత్రులు ప్రాణాలతో విలవిలలాడుతున్న సమయంలో సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించడంలో అంబులెన్స్ పైలెట్ల పాత్ర మరువలేనిదని అన్నారు.అంతేకాకుండా పేషంటు పరిస్థితి సీరియస్ గా ఉన్న సమయంలో డాక్టర్ల సూచన మేరకు దూర ప్రాంతాలైన కర్నూల్,మహబూబ్ నగర్ హైదరాబాద్ వంటి నగరాలలోని ఆస్పత్రులలో చేర్పించి రోగికి వైద్యాన్ని అందించడంలో అంబులెన్స్ పైలెట్ల కృషి వెలకట్టలేనిదని అన్నారు.రోగులను తమ ఇంటి మనుషులుగా భావించడంలో అంబులెన్స్ పైలెట్లు మానవత్వానికి మారుపేరు అని అన్నారు.అదేవిధంగా పైలెట్లు రాత్రినకా,పగలనకా డ్యూటీ చేస్తున్న సమయంలో తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అంబులెన్స్ పైలెట్ లు పాల్గొని అంజి,అభిషేక్,స్వాసు,కృష్ణ,భాస్కర్,ప్రభాకర్,బిజ్వారం రవి, తిక్కన్న, రఘు,రవి, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషన్ లు తిమ్మేష్, శ్రీను,మహేష్లు పాల్గొన్నారు.







## బి.ఆర్.ఎస్ పార్టీలో కాంగ్రెస్,బిజెపి పార్టీ ల నుండి చేరిక

**గద్వాల (ప్రజా జ్యోతి) మే 26:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం నుండి ఆయా గ్రామ ప్రజలు కాంగ్రెస్,బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల నుండి భారీగా హైదరాబాదుకు తరలి వెళ్లడం జరిగింది హైదరాబాద్ తెలంగాణ భవన్ లో,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించిన కేటీఆర్. మరియు కేటీఆర్ మాట్లాడుతూ..గద్వాల జిల్లాలో బాసు హనుమంతు నాయుడు ని మీరంతా బలోపేతం చేయాలని ఎందుకంటే రాబోయే రోజుల్లో కచ్చితంగా బి ఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది ఎందుకంటే తక్కువ సమయం కాంగ్రెస్ పార్టీ ప్రజలలో విఫలమయింది. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలపై జరుగుతున్న పరిణామాలను గుర్తించిన ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉంద తెలపడం జరిగింది.





## స్కూలు ఓపెనింగ్ రోజే యూనిఫార్మ్స్, టెక్స్ బుక్స్ విద్యార్థులకు అందించాలి

**జిల్లా విద్య అధికారిరమేష్ కుమార్**

**కల్వకుర్తి, మే 26 (ప్రజా జ్యోతి):** స్కూలు ఓపెనింగ్ రోజే విద్యార్థులకు యూనిఫార్మ్స్ టెక్స్ బుక్స్ అందించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని స్టిచ్చింగ్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా అధికారి రమేష్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 31వ తేదీ లోపు యూనిఫామ్ కుట్టి పాఠశాలలకు పంపించాలని మహిళా సంఘాలను కోరారు. స్కూలు రీ ఓపెనింగ్ డే నాటికి విద్యార్థులకు యూనిఫార్మ్స్, టెక్స్ బుక్స్ మరియు నోట్ బుక్స్ అందించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని డిఈఓ అన్నారు. జూన్ 12 నాడు విద్యార్థులకు యూనిఫార్మ్స్, పాఠ్య పుస్తకాలు మరియు నోట్ బుక్స్ విద్యార్థులకు అందించాలని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. వారి వెంట సెక్టోరియల్ ఆఫీసర్ వెంకటయ్య ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నర్సాపూర్(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చిన్న చింతకుంట, పెద్ద చింతకుంట గ్రామాలకి చెందిన పలువురు నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి సమక్షంలో డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులైపై పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షుడు మల్లేశం, రుస్తుంపేట మాజీ ఎంపీటీసీ అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్, ఓబిసి సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నరేష్, మోహన్ దాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పను ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు.

**వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 26 :** కొందరు రైతులు స్థలాభావం వల్ల పండించిన ధాన్యాన్ని రోడ్లపై పోసి మార్పిడి చేయడం, ఆరబెట్టుకోవడం వంటివి చేస్తుంటారు. అయితే నిత్యం వాహనాలు తిరిగే రోడ్లపై ధాన్యాన్ని అరబెట్టడం ప్రమాదాలకు కారణం అవుతోంది. తాజాగా ఇలా ధాన్యం కుప్పలను రోడ్డుపైనే వుంచడంతో రాత్రి సమయంలో వడ్ల కుప్పను ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు గ్రామానికి చెందిన దాసరి కిరణ్ (28) తండ్రి సత్తయ్య, రాత్రి 7:30 ని, సమయంలో నెల్లూరు నుండి వెల్దుర్తికి వస్తున్న క్రమంలో వెల్దుర్తి మండలం నెల్లూరు శివారులో వడ్లకుప్పను ఢీకొని తీవ్ర గాయాలు కాగా, విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం తూప్రాన్ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నకిలీ పత్తి విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు




**నాగర్ కర్నూల్, 26 మే ప్రజా జ్యోతి :** ప్రభుత్వ అనుమతి లేని బి టి-3 నకిలీ పత్తి విత్తనాల నియంత్రణకు పోలీస్,వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ టీంలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా సమీకృత సమావేశ భవనంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన నకిలీ పత్తి విత్తనాల నియం త్రణపై అధికారులు, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ టీమ్‌ల సమన్వయ సమావేశంలోజిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జూన్ నెల కంటే ముందుగానే వర్షాలు పడుతున్నందున వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయని జిల్లాలో రైతులు వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు చేస్తున్నారని,నాగర్ కర్నూల్ జిల్లా 2 లక్షల 86 వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తారని, వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు చెప్పారు.జిల్లాకు 2,865 క్వింటాళ్ల పత్తి విత్తనాలు అవసరం కాగా ఇప్పటికే 573 క్వింటాళ్ల పత్తి విత్తనాలను సరాఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతిలేని బిటి-3 నకిలీ పత్తి విత్తనాల వంటివి అమ్మడం,విత్తడం,ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మడం చట్టరీత్యా నేరమని,అటు వంటి వారిపై 10 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బిటి-3 నకిలీ పత్తి విత్తనాలు విత్తడం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా వాతావరణం కలుషితం అవుతుందని,నకిలీ పత్తి విత్తనాల వల్ల వచ్చే పత్తితో తయారు చేసిన దుస్తువులు దరిస్తే చర్మ క్యాన్సర్ వస్తుందన్నారు. మంగళవారం 24 టాస్క్ పోర్స్ టీంలు జిల్లాలోని 733 డీలర్ ఓట్‌లెట్‌లను తనఖీ చేయాలని ఈ తనిఖీల్లో కాలం చెల్లిన విత్తనాలు అమ్మినా,నిల్వ ఉంచినా,అనుమతి లేని విత్తనాలు అమ్మినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అనుమతి గల బిటి-2 పత్తి విత్తనాలను మాత్రమే లైసెన్సుడు ఓట్ లెట్ డీలర్ల నుంచి కొనుగోలు చేయాలని,చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్,జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్,మండల వ్యవసాయ అధికారులు,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి



**నాగర్ కర్నూల్, మే 26 ప్రజా జ్యోతి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం అధికారులకు సూచించారు .జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ భవనం లో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమానికి 47 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కరెంట్ అధికారులు నిర్లక్ష్యంతో గేదె మృతి

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 26:** కరెంట్ అధికారులు నిర్లక్ష్యంతో గేదె మృతి చెందిన చేదు ఘటన తిమ్మాపూర్ లో చోటుచేసుకుంది,శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాసం మల్లేశం కు చెందిన గేదె మేత కోసం వెళ్లి ట్రాన్స్ఫార్మర్ కరెంటు వైర్ కు తగిలి మృతి చెందింది,అక్కడే ఉన్న మల్లేశం భార్య రామమ్మ కాపాడడానికి వెళ్లి కరెంట్ షాక్ గురై గాయాలయ్యాయి,రైతు మల్లేశం మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ చెందిన బోరు మోటర్లు బంధు ఉన్నందున ట్రాన్స్ఫార్మర్ ఆఫ్ చేయమని కరెంట్ అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం వలన ఈ ప్రమాదం జరిగిందని బాధిత రైతు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు, అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, బాధిత రైతును ప్రభుత్వ ఆదుకోవాలని రైతులు కోరారు

## చాకరిమెట్ల దేవస్థానం లో నేడే వేలం పాట,,

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 26:** శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో టెంకాయలు,పూజ సామాగ్రి వేలం పాట నేడే నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ,ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ,కార్యనిర్వహకాధికారి సార శ్రీనివాస్ తెలిపారు,శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో గల అభయారణ్యంలో స్వయంభూగా వెలిసిన శ్రీ సహకారం ఆంజనేయస్వామి దేవస్థానం లో ప్రతి ఏటా నిర్వహించే వేలం పాటను 2025-2026 సంవత్సరానికి గాను,ఈరోజు ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు,20 తారీకు రోజున వేలంపాట నిర్వహించిన దేవాదాయ శాఖ అనుకున్న సవాల్ రాకపోవడంతో వేలం పాటను 27-05-25న వేలం పాట ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు

## గురు పీఠం దేవాలయాలకు రెండు కంచు గంటలు బహూకరించిన పుణ్య దంపతులు




**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 26:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో నెలకొల్పిన శ్రీ గురు పీఠంలో నూతనంగా నిర్మించిన దేవాలయాలకు మండల పరిధిలోని పాంబండ గ్రామానికి చెందిన అక్క మల్ల లక్ష్మి,మైసయ్య యాదవ్, దంపతులు శ్రీ గురు పీఠం దేవాలయాలకు రెండు కంచు గంటలు,సుమారు 22 వేల రూపాయల విలువగల గంటలను శ్రీ గురు పీఠంకు బహూకరించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముళ్ల మైసయ్య యాదవ్ మాట్లాడుతూ శ్రీ గురు పీఠంలో నిర్మించిన దత్తాత్రేయ స్వామి,శ్రీ షిరిడి బాబా స్వామి,దేవాలయాలకు రెండు విలువైన గంటలు తమ కుటుంబం తరుపున అందించడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ షిరిడి బాబా స్వామి,ఆశీస్సులు మైసయ్య యాదవ్ కుటుంబానికి ఉండాలని శ్రీ గురు పీఠం తరపున తాము కోరుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముళ్ల మైసయ్య యాదవ్ కు కూడా తాము శ్రీ గురు పీఠం తరపున ఆహ్వాన పత్రిక అందజేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# సీడ్స్ మరియు ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు

చేర్యాల(కొమురవెళ్ళి) మే 26 (ప్రజాజ్యోతి): కొమురవెళ్ళి మండల కేంద్రంలోని సీడ్స్ %d% ఫర్టిలైజర్ షాప్ లలో తనిఖీలు నిర్వహించారు కొమురవెల్లి ఎస్ఐ రాజు,మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న రాష్ట్ర సీఎంఓ ఇంటెలిజెన్స్ ఇన్స్పెక్టర్ తాడ మహేందర్ రెడ్డి

హుస్నాబాద్, మే 26 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర సిఎంఓ ఇంటెలిజెన్స్ ఇన్స్పెక్టర్ తాడ మహేందర్ రెడ్డి తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అపోలో హాస్పిటల్స్ మేనేజర్ తాడ శ్రీనివాస్ రెడ్డి దంపతులు సోమవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో అమ్మవారికి వెండి కండ్ల తొడుగు అందజేశారు. అనంతరం ఆలయ ఈవో అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, వీర రాజు, ఆలయ పూజారి పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు ధర్నా

**భూ సమస్య పరిష్కరించాలని వినతి**

**ప్రాజెక్టులో కోల్పోయిన భూమికి నష్టపరిహారం చెల్లించాలి**



హుస్నాబాద్, మే 25 (ప్రజా జ్యోతి): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట తహసిల్దార్ కార్యాలయం ఎదుట సంపత్ అనే రైతు ధర్నా చేపట్టాడు. ఏళ్ల తరబడి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న భూ సమస్య పరిష్కారం కావడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో కోల్పోయిన ఎకరం 10 గుంటల భూమికి నష్టపరిహారం ఇవ్వలేదని, మిగిలిన భూమి విషయంలో కూడా అధికారులు న్యాయం చేయడం లేదంటూ రైతు సంపత్ ఆవేదన వ్యక్తం చేశాడు. గత ప్రభుత్వం తాను కోల్పోయిన భూమికి నష్టపరిహారం రాకుండా చేసిందని వాపోయాడు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి అధికారులను ఆదేశించిన అధికారులు సమస్యను పరిష్కరించకుండా దాటి వేస్తున్నారని వెల్లడించాడు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి భూమి తనకు సంబంధించిందేనని నిర్ధారించి నెలలు గడుస్తున్న సర్వే రిపోర్ట్ ఉన్నతాధికారులకు పంపించకుండా జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.





## రైతులకు ప్రభుత్వం సకాలంలో ఎరువులు విత్తనాలు అందించాలి

హుస్నాబాద్, మే 25 (ప్రజా జ్యోతి): రైతులకు ఎరువులు విత్తనాలు సరిపడే విధంగా అందేలా చూడాలని అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం హుస్నాబాద్ వ్యవసాయ డివిజనల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రాజు కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం కానున్నది దశలో ఉన్నది రైతులకు సరిపడే ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే హుస్నాబాద్ ప్రాంతంలో అక్కడ అక్కడ ఈ మధ్య కురిసిన వర్షాలకు దుక్కులు దున్నకుని భూమినీ సాగు చేసుకుంటున్నారని జూన్ మాసంలో ఎక్కువ వ్యవసాయ పనులు ప్రారంభ అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సాగు పంట నివేదికలు తీసుకొని దాని తగ్గట్టుగా హుస్నాబాద్ ప్రాంత రైతులకు ఎరువు, విత్తనాలు కొరత రాకుండా చూడాలన్నారు. హుస్నాబాద్ ప్రాంతం ఎటు చూసిన నాలుగు జిల్లాల సరి హద్దులలో ఉన్నది కాబట్టి నకిలీ విత్తనాలపై నిఘా పెంచి నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చర్యలు తీసుకొని రైతులు మోసపోకుండా చూడాలన్నారు. ఫర్టిలైజర్ షాప్ ల దుకాణలలో ఎరువు, విత్తనాలు బ్లాక్ చేయకుండా స్టాక్ లపై ఎప్పటిక అప్పుడు తనిఖీ చేయాలన్నారు. అదేవిదంగా గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో వుండే విధంగా చూసి రైతుల సమస్య లు పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, మండల సీనియర్ నాయకులు పాకాల శ్యామ్ సుందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టాలి



హుస్నాబాద్, మే 26 (ప్రజా జ్యోతి): మత్స్యకారుల లబ్దికోసం 2016 లో అప్పటి ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టిందని హుస్నాబాద్ మండలం ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పోన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏనాడు కూడా సకాలంలో చెరువులలోకి చేప పిల్లలను వదిలిన దాఖలాలు లేవన్నారు. కాంట్రాక్టర్ల వైఖరి, నిధుల కొరత, అధికారుల సమన్వయలేమితో ఆ పథకమే అభాసుపాలు అవుతుందని ఆరోపణలు వస్తున్నాయన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది అయినా ముందస్తుగా టెండర్లు పిలుస్తారు అనుకుంటే మే నెల మూడో వారం వచ్చిన ఇప్పటివరకు ఆ దిశగా అడుగు వేయనట్టుగానే కనిపిస్తుందన్నారు. ఇప్పటికే టెండర్లు పిలిస్తే వారి పని తొందరగా చేసుకొని సకాలంలో చేప పిల్లలు ఇస్తారు కానీ ప్రభుత్వం చేప పిల్లల పంపిణీకి సంబంధించిన టెండర్లకు మత్స్య శాఖ సిద్ధం కానట్లుగానే తెలుస్తుందన్నారు. మరొక పక్క ఈ ఏడాది ముందస్తు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది కానీ మత్స్యశాఖ ఇప్పటివరకు చేపపిల్లల పంపిణీకి ఎలాంటి కసరత్తు చేయలేదన్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకునీ ఉంటే జూన్ మొదటి వారంలో ఖరారు చేసుకుని రెండో వారంలో చేప పిల్లలను పంపిణీ చేయడానికి వీలుంటుంది జూన్ నుండి ఆగస్టు మధ్యలో చేప పిల్లలను చెరువులో వదులుతేనే ఎదుగుదల ఉంటుంది ఆలస్యం అయితే చేపలు ఎదుగుదల లేక ధర రావడం లేదన్నారు. ఒక కిలో నుండి రెండు మూడు కిలోలు ఎదగాలంటే జూన్ జులైలో చేపలను చెరువులో వదిలితే అప్పుడే ఎదిగి మార్కెట్లో మంచి ధర వస్తుందని ఇప్పటివరకు కూడా ఆ ప్రక్రియను మొదలు పెట్టలేదు అంటే అసలు ఆ పథకం ఉంటుందా పోతుందా కూడా నమ్మకం లేదన్నారు. వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేశారు.